నెల్లుట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రోహిత్‌సింగ్

గన్నీ బ్యాగుల కొరత రానివ్వొద్దు

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

లింగాలఘనపురం, ఏప్రిల్ 10 : రైతులకు గన్నీ బ్యాగుల కొరత రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అనారు. మండలంలోని నెల్లుట్ల, కుందారం, చీటూరు, పటేలుగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిత్‌సింగ్ మాట్లాడుతూ గన్నీ బ్యాగులను అందించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. మధ్యదళారీల బారి నుంచి రైతులను కాపాడేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని రోహిత్‌సింగ్ వివరించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకుని మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి, డీపీఎం అనిల్, సివిల్‌సప్లై డీటీ శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, మల్లేశం పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ లేని వాహనాలు నడుపొద్దు

పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి

వాహనదారులతో మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 10: రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడిపితే సీజ్ చేస్తామని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఎస్సైలు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్సూ, పొల్యూషన్, ఫిట్నెస్ పత్రాలు సరిగా ఉండాలన్నారు. లేకుంటే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. శబ్దం వచ్చే వాహనాలపై వేగంగా ప్రయాణించొద్దని సూచించారు. ఆనంతరం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తి, దేవరుప్పుల, మంచుప్పుల దర్గాలను సీఐ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట ఎస్సైలు మోడెం సాయి ప్రసన్నకుమార్, ఎం లింగారెడ్డి, యాకూబ్ హూస్సేన్, చెన్నకేశవులు ఉన్నారు.

జనగామకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

బచ్చన్నపేట, ఏప్రిల్ 10 : జనగామలోని ఉషోదయ ఫంక్షన్‌హాలులో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దికుంట రాధ, పీఏసీఎస్ జిల్లా డైరెక్టర్ దాసారం శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, జావీద్, మల్లారెడ్డి, పరమేశ్, బాలరాజు, చంద్రమౌళి, కుమార్, సత్యనారాయణ, గంగం సతీష్‌రెడ్డి, కరుణాకర్, ముశిని రాజు, అనిల్‌రెడ్డి, కనకయ్య, బాల్‌రెడ్డి, నర్సింహులు, కోనేటి స్వామి, శశిధర్‌రెడ్డి, మల్లేశం, తార, శ్రీధర్, ఆంజనేయులు, శివకుమార్ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT JANGAON

E.P.No. 379 of 2022
in
ARB No. 684 of 2014

Between:
Shriram City Union Finance Ltd. ...DHR
And
G. Mohan Babu and others ...JDR

Jdr1) G. Mohan Babu S/o Dhanunjaya Rao, Age: 38 yrs, Occ: Business, R/o 1-2-235, Housing Board, Chowrastha, Jangaon of Jangaon District.

Whereas DHR Company above E.P for recovery of Award Amount against you for relief of Immovable Property Attachment of you, these to give you notices that you are to appear before this court in person of by a pleader on this 25 day of 04, 2024 at 10.30 A.M to show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
Date: 08-04-2024
Sd/- **CH. NARSINGA RAO**
Advocate for Dhr.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ధాన్యం రైతు దగా..

- జనగామ మార్కెట్‌లో అడ్డి వ్యాపారుల సిండికేట్
- ధర తగ్గించి ధాన్యం కొనుగోలు
- నిలదీసిన రైతులు.. మార్కెట్‌లో ఉద్రిక్తత
- రైతుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మద్దతు ధరకు కొనుగోలు చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరిక
- మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశాలు
- ధర తగ్గించిన వారిపై క్రిమినల్ కేసులు

మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

జనగామ, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ రోడ్డెక్కని రైతులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో అడ్డి వ్యాపారులు, మధ్యదళారులు సిండికేట్‌గా మారి ధాన్యం ధరను అమాంతం తగ్గించి రైతులను నిలువునా ముంచుతున్నారు. తాము అనుకున్న ధరకు అమ్ముకోకుంటే రోజుల తరబడి రైతులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొన్నది. వ్యాపారులు, దళారులతో మార్కెట్ అధికారులు కుమ్మక్కై నిండా ముంచుతున్నారని ఆరోపిస్తూ బుధవారం సాయంత్రం రైతులు మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. వ్యాపారులు ధర తగ్గించి కొంటున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని రైతులు, రైతు సంఘాల నాయకులు మార్కెట్ కార్యదర్శి, ఇతర అధికారులతో వాగ్వివాదానికి దిగడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ధాన్యం క్వింటాల్‌కు రూ.2,200 మద్దతు ధర కల్పించాల్సి ఉండగా, నిన్నటి వరకు రూ.1,900 చొప్పున కొనుగోలు చేశారు. బుధవారం ఆలస్యంగా వేలం పాటలను ప్రారంభించిన వ్యాపారులు తేమ, తాలు శాతం అధికంగా ఉందన్న కుంటి సాకులు చెప్పి 10 వేల బస్తాలను ఆన్‌లైన్‌లో క్వింటాల్ ధాన్యం ధర కేవలం రూ.1,500కు తగ్గించి కొనుగోళ్లకు సిద్ధం కావడంతో రైతులు ఆందోళనకు దిగారు.

మార్కెట్ కార్యదర్శి సస్పెండ్.. వ్యాపారులపై క్రిమినల్ కేసులు..

ఆదేశించిన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ధాన్యం ధర తగ్గించి కొనుగోళ్లకు సిద్ధమైన వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు బాధ్యుడైన మార్కెట్ కార్యదర్శి భాస్కర్‌ను సస్పెండ్ చేస్తూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. మార్కెట్‌లో రైతుల ఆందోళన చేస్తున్నారనే సమాచారంతో అక్కడికి వచ్చిన ఆయనను రైతులు చుట్టుముట్టి వ్యాపారులు తమను నిండా ముంచుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేయడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పక్కనే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం ఉందని, మద్దతు ధర రాకుంటే అక్కడికి వెళ్లాలని సూచించినా అక్కడ కొనుగోళ్లు ప్రారంభం కాలేదని రైతులు అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రోహిత్‌సింగ్ మార్కెట్ యార్డులో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ఆదేశించారు.

వ్యాపారులు, రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

కొనేదాక మార్కెట్‌లో కూర్చుంటా : ఎమ్మెల్యే పల్లా

మార్కెట్‌లో రైతుల ఆందోళన చేస్తున్నారనే సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. మీ వెంట నేనున్నా.. ఎట్లా కొనరో చూద్దాం..రేపు సెలవు దినమైనా యార్డులో ఉన్న ధాన్యం అంతా మద్దతు ధరకు కొనాలి.. లేకుంటే యార్డుకు వచ్చి కూర్చుంటా.. అని అధికారులను హెచ్చరించి రైతులను భరోసా కల్పించారు. మద్దతు ధర, కొనుగోళ్లలో జాప్యం, వ్యాపారుల సిండికేట్ వంటి అంశాలపై రైతులతో కలిసి సంబంధిత అధికారులను పల్లా నిలదీశారు.

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కడియం శ్రీహరికి గుణపాఠం తప్పదు

బీఆర్ఎస్ యూత్ నాయకుడు కమలాకర్

సమావేశంలో మాట్లాడుతున్న కమలాకర్

రఘునాథపల్లి, ఏప్రిల్ 10 : బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికార దాహంతోనే కాంగ్రెస్‌లో చేరినందున ప్రజలే గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు కుర్ర కమలాకర్ అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లిలో బుధవారం బీఆర్ఎస్ యూత్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి విశ్వాస ఘాతకుడిలా మారారని, స్వార్థ రాజకీయాలతో కన్నతల్లి లాంటి బీఆర్ఎస్‌ను మోసం చేశాడని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది పోరాటం చేసినా వారిని కాదని కడియం శ్రీహరికి ఉద్యమ నేత కేసీఆర్ ఎన్నో పదవులు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను ప్రజలు చిత్తుగా ఓడిస్తారని కమలాకర్ స్పష్టం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నీల భాస్కర్, కుర్ర నవీన్, మంద రమాకాంత్, ఐలోని మురళి, కన్నారపు యాదగిరి, నీల నాగరాజు, సాంబరాజు, లింగం, ముప్పిడి సందీప్, అఖిల్, కనకరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా 'ప్రేరణ ఉత్సవ్'

ప్రతిభ చూపిన విద్యార్థులకు అధికారుల అభినందన

సమావేశంలో మాట్లాడుతున్న విదాశాఖ అధికారులు సారయ్య, శ్రీనివాస్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 10 : వరంగల్, జనగామ జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం జిల్లా స్థాయి 'ప్రేరణ ఉత్సవ్' పోటీలు నిర్వహించారు. వ్యాస రచన, డ్రాయింగ్, పాటలు, పద్యాలు, రచన, కార్టూన్స్‌తోపాటు ఇతర విభాగాల్లో విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభకనబర్చారు. ఈ సందర్భంగా వరంగల్, జనగామ జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారులు మాలోత్ సారయ్య, బొమ్మనబోయిన శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే 'ప్రేరణ' ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భారతీయ సంస్కృతీసంప్రదాయాలతోపాటు సాంస్కృతిక వికాస అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని 122 పాఠశాలల నుంచి 243 మంది విద్యార్థులు పాల్గొనగా, జనగామ జిల్లాలోని 88పాఠశాలల నుంచి 172మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన రెండు జిల్లాల విద్యార్థులను ఎంపిక చేశారు. వీరిలో జిల్లాకు 15మంది బాలురు, 15మంది బాలికల చొప్పున మొత్తం 60మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి గుజరాత్‌లోని వాడ్రానగర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో వారం రోజుల పాటు రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రత్యేక శిక్షణ అందిస్తారని తెలిపారు. భారతీయ సంస్కృతి, చారిత్రక వారసత్వం, వికసిత్ భారత్ @ 2047, భారతీయ కళలు, శాస్త్రవేత్తలు, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సేవకులు, దేశంలో సాంకేతిక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హీరాలాల్, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు సుధీర్, రామలింగయ్య, అనురాధ, అనిత, వెంకటేశ్వర్లు, భవాని, కృష్ణవేణి, చక్రవర్తుల శ్రీనివాస్, అశోక్, మాధవి, ప్రభ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

వడదెబ్బపై అవగాహన కల్పించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాతో వీడియో కాన్ఫరెన్స్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 10 : వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి సీఎస్ శాంతికుమారి తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సీఎమ్మార్ రైస్‌పై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మంచినీటి వనరులను గుర్తించి మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలోపు మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో 273 పాఠశాలలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన పనుల ప్లాన్ బడ్జెట్ అంచనా వ్యయ నివేదిక వివరాలను మూడు రోజుల్లోగా అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీ, సబ్ సెంటర్లలో అవసరమైన ఔషధ నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సీఎమ్మార్ రైస్ లక్ష్యాన్ని మిల్లర్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో అనిల్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీఎం సివిల్ సప్లై ప్రసాద్, డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

పాలకుర్తిలో మాట్లాడుతున్న రోహిత్ సింగ్

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 10: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని అదనపు కలెక్టర్, నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఎన్నికల కోడ్ అమలుపై సమావేశం నిర్వహించారు. రోహిత్‌సింగ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పరమైన సమావేశాలు, సభలు నిర్వహించొద్దన్నారు. రాత్రి 10నుంచి ఉదయం 6గంటల వరకు మైకులు, డీజేలు, ప్రచార రథాలు తిరుగొద్దన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల గోడలపై ఎన్నికల రాతలు ఉండొద్దన్నారు. సమావేశంలో తహసీల్దార్ టీ వెంకటేశం, నాయబ్ తహసీల్దార్లు ఎం రామారావు, వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైర్ భార్గవ్, బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకన్న.

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 10 : ఎన్నికలు కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళిపై వారికి వివరించారు. సమావేశాలు, సభలు నిర్వహించేందుకు అనుమతుల కోసం సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవరైనా కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని వెంకన్న స్పష్టం చేశారు. సమావేశంలో ఎన్నికల డీటీ రాజేశ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాచర్ల గణేశ్, రమణారెడ్డి, తెల్లాకుల రామకృష్ణ, ఐలోని అంజిరెడ్డి, వెంకట్, కుర్ర వెంకటేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

కోతి ఉప్పలయ్య కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, ఏప్రిల్ 10: మండలంలోని కోలుకొండకు చెందిన మాజీ ఎంపీపీ, టీ-పీసీసీ మాజీ కార్యదర్శి కోతి ఉప్పలయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కోతి ఉప్పలయ్య పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ బస్వ సావిత్రి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశం, కొల్లూరు సోమయ్య, రాయపర్తి మండల నాయకుడు బిళ్ల సుధీర్‌రెడ్డి, చింత రవి, కోతి పద్మ, వంగ అర్జున్, జేరిపోతుల సాయిలు, కోతి ప్రవీణ్, సుడిగెల హనుమంతు, కాడబోయిన ఐలయ్య, బస్వ వెంకన్న, గండిపల్లి యాకయ్య, కాసాని ఎర్రయ్య, కోక్యానాయక్, స్థానిక నాయకులు పాము మోహన్, ఖానీం, కూర్నాల రవి, మైసారావు, బోనగిరి యాకస్వామి, మాచర్ల బాబు, గనుసాక ఎల్లేష్, మేకల సంపత్, యాదగిరి ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలి

రికార్డులు పరిశీలిస్తున్న దేవీప్రసాద్

బచ్చన్నపేట, ఏప్రిల్ 10 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు రికార్డులు సక్రమంగా ఉండాలని నారాయణపూర్ పంచాయతీ కార్యదర్శి దేవీప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎంతమంది ఉన్నారనే వివరాలను తెలుసుకున్నారు. మరోవైపు లింగంపల్లి, పోచన్నపేట, కేశిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, కట్కూర్, తమ్మడపల్లి, ఇటికాలపల్లి , కొన్నె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, రాధాకృష్ణ, సౌజన్య, అనిల్, కరుణాకర్, ఉపేందర్, వెంకట్‌తోపాటు అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ, కమల, రాములమ్మ, ప్రమీల, బాలమణి, వసుమతి, శ్రీలత, వసంత, శ్రీలత, అంజమ్, సంతోష, దేవకి, రేణుక, తిరుమల, కనకలక్ష్మి, బాబాలక్ష్మి, ఉష, పద్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న ఇమ్మడి జితేందర్‌రెడ్డి

కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి సాయం

బచ్చన్నపేట, ఏప్రిల్ 10 : మండలంలోని కేశిరెడ్డిపల్లిలో కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి బుధవారం బీఆర్ఎస్ నేత ఇమ్మడి జితేందర్‌రెడ్డి రూ.30వేలు ఆర్థిక సాయం అందించారు. ఎన్నికల ముందు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సాయం అందించినట్లు జితేందర్‌రెడ్డి తెలిపారు. కుమ్మరి సంఘం భవన నిర్మాణం కోసం వీటిని వెచ్చించాలని ఆయన కోరారు. గ్రామంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి తనవంతు సాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు ఎల్లయ్య, ఐలయ్య, బాలనర్సయ్య, కృష్ణ, రాములు, నర్సింహులు, నాగరాజు, సత్తయ్య, యాదగిరి, కిష్టయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఏప్రిల్ 10 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన నడిమింటి బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బాలరాజుతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు చేయూత నందించారు. రూ. 20వేలను పోగు చేసి మృతుడి కుటుంబానికి అందించి భరోసా కల్పించారు. బాలరాజుతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంటి శ్రీనివాస్, కొప్పురపు రమేశ్‌రెడ్డి, రజినీకాంత్, జూకంటి రాజు, ఉపేందర్, కిషన్, రాజేందర్, రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

జనగామ బస్టాండ్ ఆవరణలో తొలగించిన మర్రిచెట్టు

బస్టాండ్‌లో భారీ వృక్షాల తొలగింపు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 10 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని భారీ మర్రిచెట్టుతోపాటు వేప చెట్టును బుధవారం డిపో సిబ్బంది తొలగించారు. కొన్నేళ్లుగా అనేక మంది ప్రయాణికులకు నీడనిచ్చిన వీటిని తొలగించడం సరైంది కాదని పలువురు ప్రకృతి ప్రేమికులతో పాటు ప్రయాణికులు అభిప్రాయపడ్డారు. దీనిపై డిపో ఇన్‌చార్జి మేనేజర్ రాఘవేంద్రను వివరణ కోరగా బస్టాండ్‌లో కొత్తగా సీసీ రోడ్లు వేస్తున్న కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా అటవీశాఖ అధికారుల అనుమతి తీసుకొని వేప, మర్రి చెట్లను తొలగించామని తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

కామారెడ్డిగూడెంలో ఇఫ్తార్ విందు

దేవరుప్పుల, ఏప్రిల్ 10: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కామారెడ్డిగూడెంలో బుధవారం సాయంత్రం మహ్మద్ రసూల్-జాకీర్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పలువురు ప్రముఖులు విందుకు హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పార్టీల నియోజ